"అమ్మగారికి దణ్ణం పెట్టు" అంది రామి.

"ఈ పిల్ల ఎవరే?" తనకు దణ్ణం పెడుతున్న పిల్ల వైపు కుతూహలంగా చూస్తూ అడిగింది అనంతమ్మగారు.

"మా చెల్లెలు కూతు రమ్మగారూ. నాకు సాయంగా ఉంటుందని తీసు కొచ్చాను."

"ఇదివరకు ఓ పిల్లను తెచ్చుకున్నావు కాబోలు? ఆ పిల్ల వెళ్ళిపోయిందా?"

"ఎళ్ళిపోయిం దమ్మగారూ. కడుపున పుట్టిన పిల్లా నా కా దుండడానికి? ఎన్నాళ్ళ ఋణమో అన్నాళ్ళా ఉంటారు. అంతే, అమ్మగారూ." రామి డగ్గుత్తికతో చెపుతుంటే అనంతమ్మగారికి మనసు కలుక్కుమంది ఒక్కసారిగా. 'అవును, ఎవరి కెంత ఋణమో అంతే. అది తీర్చు కుని ఎవరి దారిని వాళ్ళు వెళ్ళిపోతారు' అనుకుంది మనసులో. అనుబంధాలు, ఆప్యాయతలు అంతా ఓ నాటకం-అంతే- ఎవరికీ ఎవరి మీదా మమతానుబంధాలు ఉండవు.

తనూ ఇలాగే ఎందరి మీదో మమతను పెంచుకుంది కాని, ఈ క్షణంలో తనకి ఎవరూ లేరు.

ఎప్పటెప్పటి సంగతులో గుర్తు రాసాగాయి ఆమెకు.

కమల మరణ శయ్యమీద ఉందని తెలిసి వెళ్ళింది తను. కమలకు బంధువుల



కేం తక్కువ లేరు. అక్కలు చెల్లెళ్ళు, అన్నలు తమ్ముళ్ళు - ఒకరేమిటి చాలా మంది వచ్చారు చివరి క్షణాల్లో ఉన్న కమలను చూడ్డానికి. కొన ఊపిరితో ఉన్న కమల చూపులతోనే తనని దగ్గరగా పిలిచింది. కమలకు అవసాన దశ వచ్చిందని తనకు తెలుసు. కళ్ళనుండి అశ్రువులు ధారకట్టగా దగ్గరగా వెళ్ళి నిలుచుంది. తన చేతిలో మూడేళ్ళన్నా నిండని తన కూతురి చేతిని పెట్టింది. ఆ దృశ్యం చూస్తున్న బంధు జనాల ముఖాలు ఒక్కసారిగా ముడుచుకుపోయాయి. బహుశా ఇంతమందిమి మేము కావలసిన వాళ్ళం ఉండగా ఏమీ కాని తన చేతిలో పసిదాన్ని పెట్టడం వాళ్ళ కెవరికీ ఇష్టం లేదు కాబోలు? అందుకే తను ముభావంగా ఉంటే– "ఆ పంటిదాన్ని నీకే అప్పచెప్పిందమ్మా. ఇక మీదట ఆ పిల్ల బరువు బాధ్యతలన్నీ నీవేను" అన్నారు తల నెరిసిన కొందరు. 'స్నేహితురాలికి ప్రాణం మీది కొచ్చిందని వెళ్ళి ఈ పిల్లను తీసుకొచ్చావేం? వాళ్ళు తీసుకెళ్ళమంటే మాత్రం ఎలా తీసుకొచ్చావు? మనకు పిల్లలు లేకపోతే ఈ పిల్లనే పెంచుకోవాలా' అని భర్త అయిష్టాన్ని వ్యక్తం చేస్తాడేమోనని జడిసింది కాని తన భయమే కాని 'ఎందుకు తీసుకొచ్చావు, ఎలా పెంచుతావు' అన్న ప్రశ్నే పోలేదు. పైగా 'మంచి పని చేశావు. ఈ పాపను పెంచి పెద్ద చేస్తే నీ మిత్రురాలి ఆత్మ సంతోషిస్తుందికూడా' అని తన కెంతో ప్రోత్సాహమిచ్చారు. తన కంటె, ఆయనే ఎక్కువ ఆదరంగా చూసేవారు పాపను. పాపకు ఒళ్ళు బాగులేకపోయినా తన కంటె ముందు ఆయనే కంగారు పడి డాక్టరు కోసం పరుగెత్తేవారు.

దగ్గర వాళ్ళను చేరదీయకుండా ఎవరో అనామకురాలి పిల్లను పెంచడం ఇటు పుట్టింటి వైపు, అటు అత్తింటి వైపు ఎన్నో దూషణలను భరించవలసి వచ్చింది.

ఇటు తోబుట్టువుల పిల్లలు, అటు అత్తింటి వైపు బంధువుల పిల్లలు ఇళ్లలో మకాం పెట్టడం మొదలు పెట్టారు. ఎవరిని వెళ్ళమంటే ఎవరికి కోపం వస్తుందో అనే భయంతో ఇల్లు ఓ సత్రంలా మారినా భరించింది తను.

"వదినా, అక్కడ చదువు సాగడం లేదు మా అబ్బాయికి" అని చిన్న ఆడపడుచు కొడుకుని పంపిస్తే, "బొత్తిగా పల్లెటూరైపోయి వైద్య సదుపాయమే లేక మహా అవస్థగా ఉందనుకో. పిల్లకే సమయంలో డాక్టరు అవసరం వస్తుందో? ఇక్కడైతే వీధికో డాక్టరున్నాడు" అంటూ అన్నగారు పురుటి కొచ్చిన కూతురిని దిగబెడితే, తోడికోడలు "పెద్దమ్మ పెద్దమ్మ అని కలవరిస్తున్నారక్కయ్యా ఈ పిల్లలు" అని ఇద్దరు పిల్లలను ఇక్కడే వదిలి వెళ్ళిపోయింది. ఇల్లు పెళ్ళివారిల్లులా సందడిగా, హడావిడిగా, ఊపిరి సలపనట్టుగా ఉండేది. వీళ్ళంతా నాకు కావలసిన వాళ్ళే. నా సొత్తులో సొత్తులే అనే తృప్తితో ఉండేది తను. కాని, తన కేం తెలుసు ఈ బంధాలన్నీ తాత్కాలికమైనవే అని–బెల్లం చుట్టూ చీమలు చేరినట్లు–పిల్లలు లేని సంపన్నురాలు తను. తన చుట్టూ వీళ్ళు చీమల్లా చేరుతున్నారని, బెల్లంలోని సారం పీల్చినట్లే వీళ్ళు తన సంపదను హస్తగతం చేసుకోవడానికే మమకారాలను నటిస్తున్నారని.

"వాళ్ళమ్మ దాన్ని మీ చేతిలో పెట్టింది, మీ ఇష్టం, మీ రేలా పెంచినా నా కభ్యంతరం లే"దని డంబాలు పలికిన కమల భర్త పాపకి పెళ్ళి చేయాలనుకుంటున్నామని తెలిసి, "నేను తండ్రిని, ఇంకా బతికే ఉన్నాను. నా ఇష్టం లేకుండా, నాతో సంప్రదించకుండా నా కూతురి పెళ్ళి చేస్తారా? బట్ ఆదేం కుదరదు, నా కూతురు, నా ఇష్టం" అంటూ పాపని ప్రయాణం చేయించి తీసుకుపోతుంటే తన లోని పెంచిన మమకారం "పాపా. . . పాపా" అని ఆక్రోశించిందే కాని, 'తీసుకెళ్ళడానికి వీల్లేదు. దాన్ని పెంచాను, నా ఇష్టం' అని అడ్డు పడగలిగిందా? ఉహూఁ ఆ శక్తి తనకి లేదు. ఎలా ఉంటుంది? పాపని తను కనలేదు, పాలివ్వలేదు. తన రక్తం ఆ పాపలో లేదు. ఎన్నాళ్ళు ఋణమో అన్నాళ్ళు పెంచిందిమమకారంతో అంతే. ఆ పాపే తను కన్న పాపయితే తన నుండి దేవుడుకూడా ఆ పాపను విడదీయలేడు. కాని, ఆ పాప తను కన్న పాప కాదు. అందుకే తన నుండి వేరు చేయగలిగారు నిర్దాక్షిణ్యంగా. ఆ రోజు మనసు ఆక్రోశిస్తున్నా గుండె రాయి చేసుకుని తిరిగింది. పెద్దాడపడుచు కొడుకు ఏమన్నాడు? ఏదో ఊరు వెళ్ళి ఇంకో రెండేళ్ళు చదువుకుంటాను చదివించండి– అన్నాడు. అప్పటికే తన మనసు విరిగి పోయి ఉంది. వీళ్ళుకూడా ఇంతే. ఈ బంధాలన్నీ వ్యర్థమైనవే అనే ఇది విసుగుతో "ఇక చదివించలేమో. [illegible]

## శారదాభినందనం



ఇటీవల మద్రాసులోని 'కళాస్రవంతి' సాంస్కృతిక సంస్థ రెండవ వార్షికోత్సవం మ్యూజియమ్ థియేటర్‌లో కళాపోషకులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారి అధ్యక్షతన వైభవోపేతంగా జరిగింది. ఆయన తన అధ్యక్షోపన్యాసంలో మద్రాసులో నివసిస్తున్న తెలుగువారికి తమదీ అన్న ఒక భవనం లేకపోవడం విచారకరమన్నారు. అందుకు కృషి జరగాలన్నారు.

'కళాస్రవంతి' వార్షికోత్సవం సందర్భంగా ప్రఖ్యాత సినీనటి ఊర్వశి శారదకు కాశ్మీర్ శాలువతో సత్కారం చేశారు. పలువురు శారదను పూలమాలలతో సత్కరించారు.

ఈ సందర్భంగా నిర్మాత శ్రీ ఎమ్. ఎస్. రెడ్డి, శ్రీ నాగభూషణం, శ్రీ కృష్ణంరాజు శారదను అభినందిస్తూ ప్రసంగించారు.

'కళాస్రవంతి' పక్షాన శారదకు పద్యరత్నాలు, సన్మానపత్రం సమర్పించారు. శారద తనకు జరిపిన సన్మానానికి కృతజ్ఞతలు అందజేశారు.

ప్రథమంలో డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు రచించిన 'యథా ప్రజా— తథా రాజా' నాటకాన్ని శాంతి ఆర్ట్ థియేటర్స్ వారు ప్రదర్శించారు. గ్రామ సీమలలో సొసైటీల పేర, కంట్రాక్టుల పేర ప్రెసిడెంటులూ, వారి అనుయాయులూ జరిపే మోసాలను ఆధారంగా చేసుకున్న కథ ఇది. ఒక 10, 15 ఏళ్లనాడు ఒక వ్యక్తిని ఆంధ్రలో సజీవ దహనం చేసిన వార్త ఈ రచనకు మూలం.

ఇందులో ప్రెసిడెంటు దండధరంగా గోకిన రామారావు, ఆచారిగా సారథి, ఆఫీసర్‌గా నాగరాజారావు, శివంగా డాక్టర్ రాధాకృష్ణ, బాలయ్యగా సాంబమూర్తి, మునసబుగా శివప్రసాద్, కృష్ణయ్యగా వంగా అప్పారావు మొత్తం నాటకాన్ని నడిపించారు.

సనివాని తండ్రిగా మూగవేదనతో నటించిన ఆ పాత్ర పోషణ అపూర్వం.

తరవాత దండధరం, ఆచారి, శివంలు ఒకరిని మించి ఒకరు నటించారు. కారెక్టర్ యాక్టర్ గోకిన రామారావు తన పాత్రలో లీనమై నటించారు. మిగిలిన పాత్రలు సుమారుగా ఉన్నాయి. మహాలక్ష్మిగా నటించిన కుమారి ఇందిర సంభాషణల తీరూ, నటనా విధానం పేలవంగా ఉంది.

రంగాలంకరణ ముచ్చటగా ఉన్నా, రెండు పక్కల పౌరాణికాలకు ఉపయోగించే కర్టెన్స్ ఇక్కడ వాడడం ఏం బాగు? మొత్తంమీద ప్రదర్శన రక్తి కట్టింది.

—ఎల్లోరా

# పర్ణశాల

భద్రాచలానికి ఉత్తరంగా ఇరవై మైళ్లలో గోదావరి తీరంలోనే పర్ణశాల ఉంది. మోటారు మీద గాని, లాంచీల మీదగాని ఇక్కడకు చేరవచ్చు. శ్రీరాముడు ఇక్కడనే లక్ష్మణుడు నిర్మించిన పర్ణశాలలో ప్రవేశించాడనీ, కొంత కాలానికి సీతాపహరణ జరిగిందనీ అంటారు. పర్ణశాల నుంచి సీతాదేవి వెలుపలికి వచ్చినప్పటి అడుగుల గుర్తులు ఇప్పుడు చూపుతారు. దీని ప్రక్కనే ఆలయం ఉంది. ఆలయం ఇటీవలి భూకంపంలో శిథిలం కాగా పునర్నిర్మాణం చేస్తున్నారు. క్రమంలో ఒక పల్లె ఏర్పడి పర్ణశాల పేరుతో పెరిగింది. ఆలయంలోని మూర్తులు భూషణరహితులై వనవాస దీక్షా రూపాలలో ఉంటాయి. సీతను అపహరించిన దిక్కును చూస్తున్నట్లు ఈ మూర్తులు దక్షిణాభిముఖంగా ఉన్నవి. ఇక్కడి రాముని శోకరాముడంటారు.

ఈ ప్రాంతానికి దాపునే సీతారాముల జలక్రీడా విహార స్థలం ఉన్నది. వారు ఆసీనులైనట్లు చెప్పబడే పెద్ద శిలలు ముచ్చటగా ఉంటాయి. క్రింద నీరు లోతుగా మడుగులాగ ఉంటుంది. ఇది పద్మసరస్సు లేక సీతవాగు అనే పేరుతో గోదావరిలో కలుస్తుంది. దీని ప్రక్కనే విశాలమయిన చాపూ బండలున్నాయి. కావి రంగుతో చీరెలు ఆరవేసినట్లు కనిపిస్తాయి. వీటినే సీతమ్మవారి చీరె లంటారు. ఇక్కడే శ్రీచూర్ణం, కుంకుమ రాళ్లు ఉన్నవి. దీనికి సమీపంలోనే శూర్పణఖ ముక్కు, చెవులు కోసిన చోటు ఉన్నది. దాని మీద యాత్రికులు రాళ్లు విసురుతూంటారు.

పర్ణశాలకు ఎదురుగా గోదావరి ఆవలి ఒడ్డున ఉన్న గుట్టలను రథపు గుట్ట లంటారు. రావణుడు ఇక్కడ రథం ఆపి పర్ణశాలకు వచ్చాడట. పర్ణశాలకు నాలుగు మైళ్లలో దుమ్మగూడెం ఉన్నది. ఖర దూషణాది రాక్షసులను యుద్ధంలో చంపినది ఇచ్చటనే. యుద్ధపు దుమ్ము వలన ఏర్పడిన దుమ్ముగూడెం నేడు దుమ్ముగూడెంగా మారినది. జటాయువుకు శ్రీరాముడు అగ్ని సంస్కారం చేసిన స్థలం కూడా ఇదే. దీనికి దగ్గరలోనే లక్ష్మణగుట్ట, జటాయువుగుట్ట ఉన్నవి.



సీతవాగు

మెయిన్ రోడ్డు మీద దిగి పర్ణశాలకు సుమారు మైలు దూరం నడవాలి. భద్రాచలం దేవస్థానం వారు పర్ణశాల దేవాలయం వరకు బస్సు వెళ్లే ఏర్పాటు చేస్తే యాత్రికులకు మరింత సౌకర్యంగా ఉంటుంది. ★

**రచన ఫొటోలు:**
**ఏలేశ్వరపు నరసింహారావు**

---

వాలు. ఇప్పటికే శక్తికి మించిన బరువుని మోస్తున్నాము. ఈ బరువుని మీలో ఎవరూ మోయరు, బాబూ, ఈ బరువుని మేమే భరించాలి గాని" అని నయాన చెపితే మనసు కష్టం పెట్టుకుని వెళ్లిపోయాడు.


రెండేళ్ల కో సారి పురుడు కోసం వచ్చి నెలల తరబడి ఉండి, తృణమో పణమో తీసుకెళ్లే మేనకోడలు ఇప్పుడు ఈ వైపుకే తొంగి చూడదు. "మా అనంతం అత్త పట్టె పిసినారిది. పురుడు పోసుకుని వస్తుంటే పసిదాని ఒంటి మీద చిన్నమెత్తు బంగారమున్నా పెట్టేది కాదు" అనేది అందరి తోమా. ఆ మాటలు విని నవ్వుకునేది తను.

పెద్దమ్మా, పెద్దమ్మా అని కూడా కూడా తిరిగే మరిది పిల్లలు ఇక్కడే పెరిగి పెద్దవాళ్లయారు. వాళ్ల పెళ్లి పేరంటం తన చేతిమీదుగానే జరిగిపోయాయి.

"మేము పెళ్లి చేసుకోము, పెద్దమ్మా. నీ దగ్గరే ఉండి పోతాము" అని పాట పాడే ఆ పిల్లలు ఆ రోజు మెదలకుండా పెళ్లి పీటమీదకూర్చుంటే నవ్వొచ్చింది తనకు. పిచ్చిపిల్లలు- ఆ రోజు వచ్చేవరకూ అంతా ముందు పెళ్లి వద్దని అనేవాళ్లేను. తరవాత ఏ పెద్దమ్మా జ్ఞాపకం రాదు వాళ్లకి.

నిన్ను వదిలి వెళ్లాలంటే మా కెంతో బాధగా ఉంది, పెద్దమ్మా— అని ఆ రోజు అత్తవారిళ్ల కెళుతూ కళ్లమ్మట నీళ్లు పెట్టుకున్న ఆ పిల్లలకు తనిప్పుడు జ్ఞాపకం రాదు. తనకి ఒంట్లో బాగా లేదు. మిమ్మల్ని చూడాలని ఉందర్రా, పిల్లలూ— అని కబురు మీద కబురు చేసినా, "ఎలా రామూ? ఇక్కడ మీ అల్లుడికి భోజనానికి ఇబ్బంది కదా. ఆయన కసలే హోటల్ భోజనం పడదు. వండుకోవటం రాదు. అంతంత మాత్రం ఆరోగ్యం వాళ్లది. నే నక్కడి కొస్తే ఈయనిక్కడ మూల పడడం ఖాయం" అని తిరిగి కబురు పంపిస్తారు. వీళ్లంతా తన బంధువులేను. తన సొత్తులో సొత్తులేను. ఇప్పుడు వాళ్లకి తన అవసరం లేదు. ఎవరి జీవితాలు వాళ్లవి. ఎవరి తాపత్రయాలు వాళ్లవి. వాళ్లనీ అనుకుని లాభం లేదు. ఈ ప్రపంచమంతా ఓ పెద్ద నాటకరంగం. అందులో అందరూ పాత్రధారులే!

గతాన్ని తలుచుకున్న అనంతమ్మగారు దీర్ఘంగా ఓ నిట్టూర్పు విడిచారు. ఇప్పుడు ఈ రామి తీసుకొచ్చిన పిల్లా అంతే.




కొన్నాళ్లు ఉంటుంది. తరవాత ఏ గూటి చిలుక ఆ గూడు చేరుకున్నట్లు తన వాళ్ల దగ్గరకు వెళ్లిపోతుంది. పెంచిన మమకారం చంపుకోలేక రామి కొన్నాళ్లు బాధ పడుతుంది; దుఃఖిస్తుంది. అది సహజమేను.

"వెళ్లొస్తా మమ్మగారూ!" రామి వెళ్ల నుద్యుక్తురాలయింది.

"అప్పుడే వెళతావా, కాస్సేపు కూర్చో" అన్న దామె. 'ఇటువంటి బంధాలను పెంచుకోకు. పెంచుకుంటే నా లాగే నీవూ బాధ పడవలసి వస్తుంది. వాళ్లు చేసిపోయిన గాయంతో" అని చెప్పదామె. కాని, రామి ఉత్సాహంగా "అమ్మగారూ, పిల్లది బొత్తిగా పాంచీరు గుడ్డలతో వచ్చింది. దీన్ని బజారు తీసుకెళ్లి రెండు జతల పరికిణీలు జాకెట్టు బట్ట తీయిస్తాను" అంటుంటే తన మనసులో మాటని బయట పెట్టలేకపోయింది. దాని భ్రాంతిని నే నెందుకు పోగొట్టాలి— అనుకుంది. ఓ రూపాయి తెచ్చి ఆ పిల్ల చేతిలో పెడుతూ "గాజులు వేయించుకోమ్మా" అంది. అంతే. వాళ్లిద్దరూ వెళుతూంటే అలాగే చూస్తూండిపోయింది చాలాసేపు. ఎవరో ఎక్కడ నుంచో పాడుతున్నారు సన్నగా "అంతా ఋణానుబంధం" అని. బహుశా ఆమె మనసే అలా అరుస్తున్నదేమో? ★